


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 01 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08


### వేగవంతంగా ఇందిరమ్మ
# ఇళ్ల ఎంపిక

**పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలి**

**ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి**

**అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాల పురోగతిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ..మిగతా 2లో

# రక్షకులే.. భక్షకుల్లా ?



**గిరిజన చట్టానికి ఆర్డీఓ తూట్లు!**

**భక్షకులకు ఆర్డీఓ అండ!!**

**ఆర్డీఓ అహంకారం ఎల్టీఆర్ కేసులకు తాళం**

**నడిస్తే నడుస్తయి లేకుంటే పెండింగ్**

**మీకెందుకంటూ ఆర్డీఓ చిందులు**

**ఎల్టీఆర్ కేసుల్లో ఆర్డీఓ నిర్లక్ష్యం**

**డిస్పోస్ అయ్యాయంటూ ఏవో,జూనియర్ అసిస్టెంట్ సమాధానం..!**

**తహసీల్దార్‌కు పంపామంటూ పొంతన లేని సమాధానాలు.!**

**ఎన్నేండ్లైనా ఆగాలి**

**మీకెందుకు ?**

**విలేకరులపై కొత్తగూడెం ఆర్డీఓ అహంకారపూరిత వ్యాఖ్యలు**

భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో: చట్టాల ను రక్షించాల్సిన అధికారి భక్షకులకు అండగా నిలిచాడు.గిరిజనేతరులకు అండగా నిలుస్తూ భూ హక్కులను కాలరాసే పరిస్థితి దాపురించింది. గిరిజన చట్టాలకు ఆర్డీఓ ఎసరు పెట్టాడు. గిరిజనుల భూ హక్కులకు రక్షణగా 1/70 చట్టం భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ లో నిర్వీర్యం చేస్తుండ్రు.గిరిజనుల భూహక్కులకు రక్షణగా నిలవాల్సిన ఏజెన్సీ చట్టాలను, ఉన్నతాధికారుల బాధ్యతలను విస్మరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయశీ కించపరిచేలా వ్యవహరిస్తోంది. టేకులపల్లి మండలంలోని రెండు రెవెన్యూ గ్రామాల్లో గిరిజనుల భూములను అక్రమంగా ఆక్రమించారనే ఆరోపణలపై గత ఏడాది ఆరుగురు నాన్ ట్రైబల్స్‌పై నమోదైన కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, అధికారుల తీరు మాత్రం గిరిజనేతరులకు కొమ్ముకాసేలా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆఫీసు అంతా గందరగోళం.. సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన సిబ్బంది!**

ఆర్డీవో కార్యాలయంలో ఎల్టీఆర్ కేసుల ఫైళ్లు ఏమయ్యాయో కనీస అవగాహన కూడా అధికారులకు ..మిగతా 2లో

### ప్రగతి పతాకగా
# ఖమ్మం

**ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



2

### విముక్త జాతుల దరికి
# ప్రగతి ఫలాలు

**సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయండి**

**అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి: సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో



## విముక్త జాతుల దరికి ప్రగతి ఫలాలు

**మొదటి పేజీ తరువాయి...**

తేజస్ నందలాల్ పవార్ పిలుపు నిచ్చారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విముక్త జాతుల దినోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కారణాల వల్ల తీవ్ర అణచివేతకు గురైన ఈ వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.బ్రిటిష్ పాలనా కాలంలో ప్రవేశపెట్టిన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' వల్ల కొన్ని వీర కమ్యూనిటీలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు.పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి దురాచారాలు వారి అభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారాయన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికీ,నేటికీ ఆ వర్గాలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు.

**మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ**

జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించినప్పుడు కేవలం విముక్త జాతులకే పరిమితం కాకుండా, వెనుకబడిన అన్ని వర్గాల అవసరాలను గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా, వైద్య రంగాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన సేవలను అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.ఏవైనా క్లిష్టమైన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సూర్యాపేట జిల్లా ఎల్లప్పుడూ చైతన్యవంతమైనదని, ఇక్కడి ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ప్రభుత్వ కార్యక్రమాలలో వారి భాగస్వామ్యం జిల్లా ప్రగతికి ఎంతగానో దోహదపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ శాసన సభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊర రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ సంఘం నుండి వీరబోయిన వెంకట్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు చిన్న శ్రీరాములు,వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక

**మొదటి పేజీ తరువాయి...**

జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలు, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 321 మంది లబ్ధిదారులను గుర్తించారని, ఇంకా 54 మంది లబ్ధిదారుల ఎంపిక పెండింగ్‌లో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికే ఇంకా పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీ సమావేశాలు నిర్వహించి, రెండు మూడు రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న 54 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక అనంతరం గెజిటెడ్ అధికారుల వెరిఫికేషన్, శాంక్షన్ ప్రక్రియను కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడతలో లబ్ధిదారులను గుర్తించి శాంక్షన్ చేయకుండా ఇళ్లను పెండింగ్‌లో ఉంచినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరపాటుగా ౹౨3 జాబితాలో నమోదైన అర్హులైన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు గుర్తించి సంబంధిత ఎంపీడీవోలకు వివరాలు అందించాలని మంత్రి సూచించారు. హౌసింగ్ లాగిన్‌లోని ౹౨3 ౼శీ ౹౨1 వీశీసబశ్రీవ ద్వారా అర్హులైన వారి ప్రతిపాదనలను వారం రోజుల్లోగా జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడే పరిష్కరించాలని సూచించారు. గెజిటెడ్ అధికారులు తమ శాఖకు సంబంధించిన విధి కాదనే కారణంతో వెరిఫికేషన్‌ను వాయిదా వేయరాదన్నారు. నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించే కార్యక్రమంలో మానవతా దృక్పథంతో పనిచేసి, వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# రక్షకులే.. భక్షకుల్లా ?

**మొదటి పేజీ తరువాయి...**



లేకపోవడం గమనార్హం. ఎల్టీఆర్ ఫిర్యాదారులు అక్షిత దినపత్రికకు ఇచ్చిన సమాచారంపై 'అక్షిత' బ్యూరో క్షేత్రస్థాయిలో నిజానిజాలు తెలుసుకునేందుకు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లగా అధికారుల డొల్లతనం బయటపడింది. కేసుల గురించి తనకు తెలియదని చెప్పిన ఏవో లక్ష్మణ్, ఆ తర్వాత కేసులు 'డిస్పోస్' (పరిష్కారం) అయ్యాయని ప్రకటించారు. మరింత స్పష్టత కోసం జూనియర్ అసిస్టెంట్ నాగమణిని వివరణ కొరగా, రికార్డులు చూసి కేసులు డిస్పోస్ అయ్యాయని ఆమె కూడా ధృవీకరించారు. ఐతే ఈ విషయం బాధితులైన గిరిజనులకు తెలియకపోవడం గమనార్హం. కనీసం ఫిర్యాదుదారులకు సమాచారం లేకుండా ఎలా డిస్పోస్ చేస్తారని ఏవోను అడగగా, తనకంటే ముందున్న స్టాఫ్ హయాంలోనే డిస్పోస్ అయ్యాయని తప్పించుకునే ప్రయత్నం చేశారు.

**టేకులపల్లి తహసీల్దార్‌కు పంపామంటూ అబద్ధాలు**

గతంలో ఈ సెక్షన్ చూసిన బాల్యానాయక్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ఆ కేసులు టేకులపల్లి మండలానికి చెందినవి కాబట్టి తగిన చర్యల కోసం టేకులపల్లి తహసీల్దార్‌కు పంపామని చెప్పారు. టేకులపల్లి తహసీల్దార్ వీరభద్రంను చరవాణిలో సంప్రదించగా తమకు ఆర్డీవో కార్యాలయం నుంచి ఎలాంటి ఆదేశాలు లేదా ఫైళ్లు రాలేదని తేల్చి చెప్పారు. చివరికి నిజాలు బయటపడటంతో సమాధానం చెప్పలేక "ఈ విషయం ఆర్డీవోని అడగండి" అంటూ ఏవో లక్ష్మణ్ చేతులెత్తేశారు.

**మీకెందుకు చెప్పాలి? మూడేళ్లయినా పడుతుంది: కొత్తగూడెం ఆర్డీవో**

ఈ వివాదంపై కొత్తగూడెం ఆర్డీవో మధును వివరణ కోరేందుకు వెళ్లిన విలేకరులకు ఆయన నుంచి ఎదురైన సమాధానం గిరిజన చట్టాలను, విలేకరులను అవమానించేలా ఉంది. చట్టబద్ధమైన బాధ్యతను పక్కనపెట్టి, ప్రజాస్వామ్య వ్యవస్థను ఏమాత్రం లెక్కచేయనట్లు ఆయన మాట్లాడారు. ఎల్టీఆర్ కేసులు నడిస్తే నడుస్తాయి, లేకపోతే పెండింగులో ఉంటాయి. మీకెందుకు చెప్పాలి? ఏడాదిలోగా ఎల్‌టీఆర్ కేసులను పరిష్కరించాలని నిబంధన ఏం లేదు. అవి రెండేళ్లు పట్టొచ్చు, మూడేళ్లు పట్టొచ్చు, నాలుగేళ్లయినా పట్టొచ్చు. అయినా ఎల్టీఆర్ కేసుల వలన చాలామంది గిరిజనేతరులు ఇబ్బంది పడుతున్నారు పాపం.. ఇంతకంటే మీకు చెప్పేది ఏం లేదు. ఏవో లక్ష్మణ్ ఏం చెబితే అదే రాసుకోండి." అంటూ విపరీత ధోరణిలో మాట్లాడారు. ఆర్డీవో స్థాయి అధికారి "పాపం గిరిజనేతరులు ఇబ్బంది పడుతున్నారు" అని బహిరంగంగా వ్యాఖ్యానించడం ఆయన ఎవరి వైపు వకాల్తా పుచ్చుకుంటున్నారో స్పష్టం చేస్తోంది. గిరిజనుల హక్కులను రక్షించాల్సిన కుర్చీలో కూర్చుని, చట్టాలను ఏమార్చేలా మాట్లాడటం పట్ల గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**తెల్లమోహం వేసిన అధికారుల వెనుక ధనబలమా? రాజకీయ ఒత్తిడా?**

ఆర్డీవో మాట్లాడిన తీరును తిరిగి ఏవో దృష్టికి తీసుకెళ్లగా, సమాధానం చెప్పలేక కంగారుపడుతూ "రెండు రోజుల తర్వాత రండి, వివరాలు చెప్తాను" అంటూ తెల్లముఖం వేశారు. ఏడాది కాలంగా నాన్చుతున్న కేసుల ఫైళ్లు హఠాత్తుగా మాయమవ్వడం, డిస్పోస్ అయ్యాయని అబద్ధాలు చెప్పడం వెనుక ఏదో పెద్ద కుట్ర ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి.ఆర్డీవో వ్యాఖ్యానించినట్లు ఎల్‌టీఆర్ కేసుల పరిష్కారానికి కాలపరిమితి లేదనడం పచ్చి అబద్ధం. ఏజెన్సీ చట్టాల ప్రకారం భూ వివాదాలను నిర్ణీత గడువులోగా విచారించి గిరిజనులకు న్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ గిరిజనేతరులు తమ ఆస్తులను, భూములను కాపాడుకోవడానికి స్థానిక గిరిజన ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. గిరిజనుల రక్షణ కోసం తయారైన చట్టాలు ఒకవైపు ఉంటే.. ధనబలానికి తలొగ్గి అధికారులు నాన్ ,ట్రైబల్స్ ప్రయోజనాల కోసం పనిచేయడం ఎంతవరకు న్యాయం? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న ఎల్టీఆర్ కేసుల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి గిరిజనులకు న్యాయం చేయాలని బాధితులు, గిరిజన హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రగతి పతాకగా ఖమ్మం

**ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్వీఎం స్కూల్ దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని కేవలం ప్రజల ఆకాంక్షలు ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరిన తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని నియోజకవర్గంలో రవాణా తాగునీరు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో దౌర్జన్యాలు కబ్జాలు అక్రమ కేసులకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడాలని అయితే ఎలాంటి తప్పు చేయని అమాయకులు పేద ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.రోడ్లు డ్రైనేజీలు ప్రభుత్వ భవనాలు వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని వాటిని సక్రమంగా నిర్వహించి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఖమ్మం ప్రజలపైనే ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు ఖమ్మం ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలకు ఆధారాల్లేవు..

**వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**

**వరంగల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే రాజకీయంగా పెట్టుకున్న కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసు కోకుండా, విషయం లేని ఆరోపణలు చేయడం సరికాదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తప్ప తమకు పూట గడవదన్నట్టుగా కొందరు నేతలు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా బీజేపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సుమారు రూ.5,300 కోట్లు, శాశ్వత తాగునీటి వసతుల కోసం రూ.550 కోట్లకు పైగా నిధులతో పనులు చేపడుతున్నామని చెప్పారు.

వరంగల్ అభివృద్ధిలో భాగంగా రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల అభివృద్ధికి ఇటీవల రూ.25 కోట్లు మంజూరు చేయించామని, పాలిటెక్నిక్ కళాశాల కోసం కూడా నిధులు తీసుకొచ్చామని చెప్పారు.

కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు నేతలు ప్రజల్లోకి వచ్చి రాజకీయాలు చేయడం ప్రారంభించారని నాయిని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల మధ్యకు వచ్చే సీజనల్ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రజల సంక్షేమం కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకొచ్చాయని, కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే కాంగ్రెస్ విధానమని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీలక్ష్మి గణపతి స్వామి 9వ వార్షికోత్సవ వేడుకలు



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ఆవరణలోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం, సహపంక్తి భోజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కిరణ్‌రాజ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు ఈ వేడుకలను నిర్వహించారు. ఉప ప్రధాన వైద్యాధికారి ఎం. మధుకుమార్, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.డి. మదర్‌సాహెబ్, నిర్వహణ కార్యదర్శి మేకల రాజయ్యతో పాటు ఎం. జమదగ్ని, రాయల శ్రీనివాస్, భరత్ తిరుపతి, రమేష్, రఘు, శ్రీధర్, శ్రీకాంత్, టి. విజయలక్ష్మి, పుష్ప, సరోజ, సులోచన, ప్రమీల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమంలో మందమర్రి ఏరియా అధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రధాన వైద్యాధికారి కిరణ్‌రాజ్, జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఏరియా అధికారులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు ఘన స్వాగతం,సన్మానం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం సోమవారం హైదరాబాద్‌కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ,కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్-2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్, మార్క శ్రీకాంత్, జెల్ల విజయ్, నోముల మల్లేష్, దుంబాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మవద్దు

**లింగాల కానిస్టేబుల్ రాజేందర్ కనకయ్య**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** మూఢనమ్మకాలను నమ్మవద్దని లింగాల కాని స్టేబుల్ రాజేందర్ కనకయ్య ప్రజలకు అవగాహన కల్పించారు సోమవారం లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పోచమ్మ గుడిలో గ్రామానికి చెందిన ఓ మహిళ క్షుద్ర పూజలు చేసిందంటూ గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే గ్రామానికి పోలీసులు చేరుకుని ఆ మహిళను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. గ్రామంలో ఉంటే ఆ మహిళపై ప్రజల దాడికి దిగే అవకాశం ఉందని మహిళకు రక్షణ కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కానిస్టేబుల్ రాజేందర్ కనకయ్య మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ కుమార్. ఉపసర్పంచ్ కృష్ణయ్య. వార్డు సభ్యులు ఈశ్వరమ్మ బాలస్వామి రఘుపతయ్య. మణెమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లికార్జున స్వామి ఆలయం





**ఇచ్చోడ అక్షిత న్యూస్:** శ్రావణ మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని మండలంలోని పురా తన మల్లికార్జునాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చారు. మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మహిళలు కాలినడకతో సిరిచెల్మ కూ బయ లుదేరివెళ్లారు. మల్లికార్జునుడిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

## మోటపురం లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామం లో అనారోగ్యంతో మోటపురం లక్ష్మమ్మ మృతి చెందడం జరిగింది ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలసాని వెంకట చల్మా రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి 5,000 /- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పర్వత్ రెడ్డి సికిందర్ మాజీ ఎంపీటీసీ జలాల్ మాజీ వార్డు సభ్యులు,దున్న భాస్కర్ రామానుజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి నిజాముద్దీన్ రామ్ రెడ్డి వజ్రం తిరుపతయ్య జీడిగ రాంరెడ్డి బాలకిష్టయ్య గౌడ్ పాండు పెంటయ్య ఫక్రుద్దీన్ ప్రేమ్ కుమార్ యాదయ్య గౌడ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే
# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

### తహసీల్దార్ లావూరి మంగ




**నడిగూడెం, అక్షిత న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత రోజులలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని నడిగూడెం మండలం తహసీల్దార్ లావూరి మంగ కోరారు. సోమవారం నడిగూడెంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయంతో భూసారం పూర్తిగా దెబ్బతిన్నదని, మళ్లీ భూసారం పెరగాలంటే ప్రకృతి చేయాలన్నారు. తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో కనీసం ఒక అర ఎక రంలో లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు తమ ఇళ్లల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. భూసారం పెరగాలంటే పశువుల పెంట, జీవామృతం, ఘనజీవామృతం, పచ్చిరొట్ట ఎరువులను వాడాలన్నారు. అలాగే చీడపీడల నివారణ కోసం మనకు అందుబాటులో లభించే ఆవు మూత్రం ఆవు పేడ ద్రావణం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, వావిలాకు కషాయం, లొట్ట పీస్ ఆకు కషాయం తదితర ద్రావణాలను తయారు చేసుకొని పిచికారి చేయాలన్నారు. దీంతో చీడ పీడలు సమర్ధవంతంగా నివారించబడతాయన్నారు. మనతోపాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం మార్గమన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గోపయ్య ను అభినందించారు. అనంతరం ఎం పి డి ఓ మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం పై చేస్తున్న రైతు చైతన్య కార్యక్రమాన్ని అభినందించారు. నడిగూడెం కు చెందిన రైతులు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గ్రామంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శనతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, సేవ్ సాయిల్, లాంటి పలు నినాదాలతో నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులను, రైతులను ఆకట్టుకున్నది. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తామని, వ్యవసాయ భూమి లేకుంటే ఇళ్లల్లో కూరగాయలు పెంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావూరి మల్సూర్, మండల వ్యవసాయ అధికారి గోలి మల్సూర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు లావణ్య, రెమిడాల దుర్గ ప్రసాద్, శ్రీనివాసరావు, ఆదర్శ రైతు కన్నెబోయిన రామారావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు హైమావతి, భాగ్యలక్ష్మి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి),విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభను విజయవంతం చేద్దాం

### బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా నిర్వహించబోయే ఎమ్మార్పీ ఎస్ జాతీయ మహాసభను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్,నారాయణపురం మండలాల ఇన్చార్జి బోయ లింగ స్వామి మాదిగ తెలిపారు. ఈ మహాసభ వేదికగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయ కత్వంలో భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు. ఈమహాసభకు యాదాద్రి భువనగిరి జిల్లా లో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర బాధ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర ,అక్షిత న్యూస్:** దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంలో పర్యటించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి, విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.4 లక్షల రూపాయల ప్రొసీడింగ్స్‌ను అందజేసి, నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. తదనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### శ్రీ సంతోషిమాత ఏజెన్సీస్ ఆర్డోస్ కూల్ డ్రింక్స్ డీలర్ షాప్ ప్రారంభం...

### కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని కౌన్సిలర్ భత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు వలిగొండ రోడ్డు బాలాజీ వెంచర్ లో శ్రీ సంతోషిమాత ఏజెన్సీస్ ఆర్తో కూల్ డ్రింక్స్ డీలర్ షాపు ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ హాజరై వారి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. షాపు యజమాని సైదిరెడ్డి స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ నబీబి జానీబాబు, ప్రముఖ వ్యాపారవేత్త చిలువేరు మంగయ్య, పుష్కాగుల శ్రీను, జి చంద్రయ్య, బోరెన్ ధర్మేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి, నరసింహ రెడ్డి,శంకర్ రెడ్డి, సలీం, సంతోష్ పంతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం

### కాంగ్రెస్ వైఫల్యాలపై ఉద్యమానికి బీఆర్ఎస్ కార్యాచరణ

### నిరసన కార్యక్రమాల విజయానికి సమన్వయంతో పనిచేయాలి

### బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 31:** డా. ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు సమావేశంలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఎదురైన ఇబ్బందులు, అమలు కాని హామీలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను గుర్తించి, వాటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా కార్యక్రమాలను నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. నిరసన కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజలతో కలిసి పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి రాబోయే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్లకు చెందిన పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి, జిల్లా, ఆత్మకూర్ మునిసిపాలిటీ కేంద్రంలో..వివక్షకు తావివ్వొద్దు

### సాధారణ సమావేశాన్ని బహిష్కరించిన బీజేపీ--బీఆర్ఎస్ కౌన్సిలర్లు




**వనపర్తి జిల్లా, ఆత్మకూర్, అక్షిత ప్రతినిధి:** ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన సాధారణ సమావేశాన్ని బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అభివృద్ధి కోసం సుమారు రూ.7 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ, వాటి కేటాయింపులో తమ వార్డులకు అన్యాయం జరుగుతోందని కౌన్సిలర్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డులకే ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నారని, బీజేపీ--బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డులకు నిధులు కేటాయించకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గంపై ఉందని స్పష్టం చేశారు.

"పార్టీలను చూసి కాదు.. ప్రజల అవసరాలను చూసి నిధులు కేటాయించాలి" అని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మురుగు కాలువలు, తాగునీరు, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతి వార్డుకు సముచితంగా నిధులు కేటాయించాలని కోరారు. సమావేశం సందర్భంగా కమిషనర్ బయటకు వచ్చి సమాధానం చెప్పాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కమిషనర్ సమాధానంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కౌన్సిలర్లు "కమిషనర్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ సమావేశ మందిరంలోకి వెళ్లి తమ నిరసనను వ్యక్తం చేశారు.

**అభివృద్ధే లక్ష్యం -- రాజకీయ వివక్ష వద్దు**

ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లను సమానంగా చూడాలని వారు కోరారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతి కౌన్సిలర్‌కు తన వార్డు అభివృద్ధి కోసం నిధులు పొందే హక్కు ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ నిధుల కేటాయింపులో పారదర్శకత, సమానత్వం, వార్డు అవసరాలకు ప్రాధాన్యత ఉండాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఆత్మకూర్ పట్టణం అభివృద్ధి చెందాలంటే అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇచ్చి, మంజూరైన నిధులను న్యాయబద్ధంగా కేటాయించి పనులను వేగవంతం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజల తరపున తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: సంగీతం శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాల పాలనలో మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల అమలుతో పాటు ప్రకటించని సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది.

ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ పాలనపై ఆరోపణలు చేస్తూ, వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్తామంటూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన తీవ్రంగా తప్పుపడుతున్నాం.

బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లోకి వెళ్లే నైతికత కోల్పోవడంతోనే ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పగ్గాలు చేపట్టిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సీట్లు గల్లంతయ్యాయి. ఉప ఎన్నికల్లో గానీ, మున్సిపల్ ఎన్నికల్లో గానీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గానీ, ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాలేదంటే బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో పనికి రాదని, కుటుంబం పార్టీకి ప్రజల్లో చోటులేదని తెలియజెప్పారు.

ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల గురించి మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులను తరిమికొడతారు. 2014 లో బిఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు 70 శాతం కూడా అమలు చేసిన పాపాన పోలేదు. తెలంగాణ రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తా అనే హామీతో మొదలైన దగా పదేళ్లు కొనసాగింది. దళితులకు మూడెకరాల భూమి అన్నారు, అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ పథకం అన్నారు, నిరుద్యోగ భృతి రూ.3016 అన్నారు, కేజీ నుంచి పిజి వరకు అన్నారు, ప్రతి జిల్లాలో వంద పడకల ఆసుపత్రి అన్నారు, ప్రతి ఇంటికి తాగునీరు, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు అన్నారు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అన్నారు, కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామన్నారు, ప్రజాస్వామిక హక్కు ఐన నిరసన తెలిపే హక్కును కాలరాసే విధంగా ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కే దక్కింది.



ప్రతి కుటుంబానికి ఉద్యోగం, రైతులకు 1 లక్ష రూపాయలు రుణ మాఫీ అన్నారు, పోడు భూములకు హక్కులు ఇస్తామన్నారు. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. పదేళ్లు చేతగాని పాలన చేసి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు ప్రజల్లోకి వెళ్తామనడం బుద్ధిలేని పని. ప్రజలు మిమ్మల్ని వెలివేశారు. తెలంగాణలో కుటుంబ పాలన నుంచి ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చింది. గత పది ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరు చెప్పి అరకొర వసతులతో, అసంపూర్తి నిర్మాణాలు చేపట్టి ప్రజలను మభ్య పెట్టారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ వద్ద డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు, రగుడు వద్ద, పెద్దూరు వద్ద నిర్మించి వదిలేసి, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించిన ఘనత గత ప్రభుత్వానిది. ప్రజా సంక్షేమానికి ఏమేమి పథకాలు ఉపయోగకరంగా ఉంటాయో ఆ పథకాలన్నీ అమలు చేస్తుంది రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేటప్పటికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉంది. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన అప్పగించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు 500 కే వంటగ్యాస్ సిలిండర్, అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్నబియ్యం పథకం, మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి ఊర్లో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.స్థలం ఉంది ఇల్లు కట్టుకుంటామని అర్జీ పెట్టుకున్న ప్రతి వారికి ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ పథకం మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, సిరిసిల్ల పట్టణంలో ప్రతి వార్డులో 20 ఇండ్లకు తక్కువ లేకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి నిరుద్యోగులకు అండగా అంటూ ఉద్యోగ కల్పనకు గ్రూప్స్ పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. యువ వికాసం ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పరీక్ష పత్రాలు లీక్ చేసి ప్రజాగ్రహానికి గురైన పార్టీ బిఆర్ఎస్ పార్టీ.

మహిళా సాధికారత కోసం మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, ఆర్టిసి బస్సు లు తీసుకొని నిర్వహించేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది. ఇంకా రెండేళ్ల సమయం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్నది, ఈ సమయంలో ఇచ్చిన మిగతా హామీలను కూడా నెరవేర్చుతున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీది. రాష్ట్రం ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను ఆశీర్వదిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబ్ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న దాన్యం కంటే తెలంగాణలో ఎక్కువ ఉత్పత్తి అయిన ధాన్యాన్ని, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. బిఆర్ఎస్ నాయకుల్లారా గత ప్రభుత్వంలో పదేళ్ల పాలనలో మీరు ఏ విధమైన హామీలను అమలు చేయలేదు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అడ్డుకోవద్దని సూచిస్తున్నాం.

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడేపు చంద్రకళ, కౌన్సిలర్లు గంగరాజు, శ్రీశైలం, లీల, జిల్లా నాయకులు చొక్కల రాము, వేముల దామోదర్, బొప్ప దేవయ్య, నీలి రవీందర్, తుంగ శివరాజ్ అల్వాల చందు టిప్పర్ కలీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనలో ఉద్ధరించిందేమీ లేదు

**కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఆరు గ్యారెంటీలు , 420 హామీలు నీటి మూటలు అయ్యాయని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ 'ప్రజా పాలన' పేరుతో పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు వాగ్దానాలు చేసిందని , ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తిగా నీటి మూటలయ్యాయని విమర్శించారు. ఆ హామీల ను అరకోరగా అమలు చేసి నేడు పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. ప్రస్తుతం కొత్తగా రాష్ట్రంలో 22-ఏ చట్టాన్ని తీసుకువచ్చి , భూ యజమానుల ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని ఫైర్



అయ్యారు.

ముఖ్యంగా సొంత భూమి హక్కుదారులను కూడా ఇబ్బంది పెట్టేలా వారి భూములను నిషేధిత 22-ఏ జాబితాలో చేర్చడం ద్వారా ప్రభుత్వం రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. నిరుద్యోగ భృతి నీ గాలికి వదిలేసి, యువ డిక్లరేషన్ అటకెక్కించి , .విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి ఉందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు .రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా ఏ వర్గాన్ని చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. రుణమాఫీ, భృతి వంటి హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పూర్తిగా స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా కొనసాగుతుందన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. ఇది ప్రజా పాలన కాదు, పక్కా ప్రజా వ్యతిరేక పాలన అని ఘాటుగా విమర్శించారు..రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను, వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని , . ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేసి, గత బిఆర్ఎస్ మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

# ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పంపిణి

**పాల్గొన్న జీడబ్ల్యూఎంసి తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ ఫోర్ట్ రోడ్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ సందర్శించరు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ వినీత్ రావుతో కలిసి కంటి పరీక్షలకు హాజరైన వారికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న తీరును పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ అభినందన సభ..

**విద్యారంగానికి ప్రమీల సేవలు ప్రశంసనీయం..... ఎంఇఓ వనం సత్య నారాయణ**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** విద్యారంగానికి కొల్లు ప్రమీల వెంకట్రావ్ సేవలు ప్రశంసనీయం అని నడి గూడెం ఎంఇఓ వనం సత్య నారాయణ అన్నారు. సోమ వారం నడిగూడెం మండలం రత్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన విద్యారంగంలో సుమారు నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయురాలు కొల్లు ప్రమీల వెంకట్రావు ఉద్యోగ విరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శారద అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రమీల విద్యాబోధన తో పాటు పాఠశాల లో మౌళిక వసతుల కల్పన కు, పేద విద్యార్థులకు అందించిన సహాయాన్ని ఆయన అభిందించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయని కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా భావంతో నిర్వహించిన ప్రమీల వెంకట్రావు సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

ప్రధానోపాధ్యాయురాలు జి.శారద మాట్లాడుతూ.. ప్రమీల వెంకట్రావుతో కలిసి పనిచేసిన అనుభవం ఎంతో విలువైనదని, ఆమె క్రమశిక్షణ, సేవా దృక్పథం, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కోదాడ మండలం లో ఆమె పని చేసిన ప్రతి పాఠశాల లో అంకిత భావం తో పని చేస్తూ వందలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్దరని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాట్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఈదమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి.పద్మావతి, సీఆర్పీ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటాచారి, మాజీ సర్పంచ్ పసుపులేటి బాబు, మండల వార్డు సభ్యుల అధ్యక్షులు మిరియాల శ్రీను, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల వెంకట్రావును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పెంచాలి, వృద్ధాప్య మహాలక్ష్మి దరఖాస్తులు తీసుకోవాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్



**చిలుకూరు, ఆగస్టు 31 (అక్షిత న్యూస్):** చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పెంచాలని ఇప్పుడు వరకు అందిన దరఖాస్తులు కూడా సర్వర్ సమస్యతో ఆన్లైన్ కాలేదని పింఛన్ అనగానే గుర్తొచ్చే వృద్ధులు వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు ఈ ప్రభుత్వం తీసుకోలేదని, అరకొర దరఖాస్తులతో కాలం గడపాలని చూస్తుంది. చేయూత దరఖాస్తు గడువు పెంచి వృద్ధాప్య పింఛన్ , వాటితో పాటు మహాలక్ష్మి పథకం దరఖాస్తులు తీసుకోవాలి మరియు దివ్యాంగులకు 6000, చేయూత పింఛన్ లబ్ధిదారులకు 4000 రూపాయలు తక్షణమే అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ డిమాండ్ చేశారు వారి వెంట జిల్లా , కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు మోదుగు శ్రీనివాసరెడ్డి, కట్టెకోల వెంకటమ్మ, బత్తిని శ్రీనివాస్, కోడారు సుదర్శన్, మోదుగు కృష్ణారెడ్డి రణబోతు వెంకటరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు తిప్పిరి శెట్టి బసవయ్య ప్రధాన కార్యదర్శిలు రామినేని నరసింహా వర్మ, కొండా శీను, నాగ చారి,ముక్క ఎల్లయ్య, బుడిగ వీరబాబు, మీసాల మట్టయ్య, బుడిగ సురేష్ పలు గ్రామాల పార్టీ బూత్ అధ్యక్షులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### నూతన గృహంలో షబాన కుటుంబానికి ఎమ్మెల్యే అభినందనలు





**తాండూరు అక్షిత ప్రతినిధి:** యాలాల్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సమక్షంలో ఆనందో త్సాహంగా నిర్వహించారు. షబాన ఉస్సేన్ ఖాద్రి కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం గృహ యజమాని షబాన ఉస్సేన్ ఖాద్రి కుటుంబ సభ్యులను కలిసి నూతన ఇంటి నిర్మాణం పూర్తయిన సందర్భంగా అభి నందించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖ సంతో షాలతో జీవించాలని, ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్య మన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రజలు సొంత ఇళ్లను నిర్మించుకుని ఆత్మ గౌరవంతో జీవించేందుకు అవకాశం కలుగుతోందని, పేర్కొన్నారు. దౌలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా లబ్ధి దారుల కుటుంబాల్లో ఆనందం నెలకొనడం సంతోషకరమని, తెలిపారు.

గృహప్రవేశ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, పాల్గొని నూతన గృహ యజ మానులకు శుభా కాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి


### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరం పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, ఎక్సైజ్, పౌరసరఫరాలు, భూ సర్వే--రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్లు--రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య--ఆరోగ్యం, మైనింగ్, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 87 వినతులను అధికారులు స్వీకరించారు.







**అధికారులతో సమీక్ష సమావేశం**

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ తనకు కేటాయించిన లక్ష్యాలను సమీక్షించుకుని, సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటి, వాటికి జియోట్యాగింగ్ చేయాలని, నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు శాఖల వారీగా నాటిన మొక్కల పురోగతి వివరాలను ఈ రోజు సాయంత్రంలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాల సాధనపై మండల, డివిజన్ స్థాయి అధికారులతో వారానికొకసారి సమీక్ష నిర్వహించాలని తెలిపారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యం, ఇప్పటివరకు సాధించిన పురోగతి, మిగిలిన లక్ష్యం, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చించాలని అన్నారు.

ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పనులకు సంబంధించి మండలాల వారీగా గ్రౌండింగ్ కానీ ఇళ్లను గుర్తించి, వాటి నిర్మాణం ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రయోజనాలు అందేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులను కూడా వేగవంతం చేయాలని అన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, అవసరమైన పనులను గుర్తించి ప్రారంభించాలని సూచించారు.

ప్రజావాణి, ఆర్టీఐ దరఖాస్తులు, కోర్టు కేసులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన అంశాలు తదితర పెండింగ్ వ్యవహారాలను అధికారులు క్రమం తప్పకుండా సమీక్షించుకోవాలని అన్నారు. ప్రతి శాఖలో పెండింగ్ అంశాలను గుర్తించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు తమ శాఖల పనితీరును ఎప్పటికప్పుడు విశ్లేషించుకుని, అవసరమైన చోట అంతర్‌శాఖల సమన్వయంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పర్యటించి, ప్రభుత్వ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో డీఆర్వో ఏ. నిర్మల, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

# రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** సిరిసిల్ల పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మొత్తం 25 అంశాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.సమావేశంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ చర్యలపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సభ్యుల సూచనలు, సలహాలు స్వీకరించి





ప్రతిజ్ఞ చేశారు.బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల కోసం లైటింగ్, గ్రావెల్, జేసీబీ, బ్లేడ్ ట్రాక్టర్ల తదితర పనులకు రూ.29 లక్షలు కేటాయించారు. వివిధ వార్డుల్లో డ్రైనేజీ కల్వర్టులు, డ్రైనేజీలు, బతుకమ్మ పాండ్లు తదితర 8 పనులకు రూ.59 లక్షలు మంజూరు చేశారు.

వివిధ వార్డుల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు రూ.10 లక్షలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.21 లక్షలు కేటాయిస్తూ పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయ భవనం రెనోవేషన్ కోసం రూ.42 లక్షలు, విద్యానగర్, నెహ్రూనగర్ వైకుంఠధామాల్లో బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల మరమ్మతులు, ఇతర పనులకు రూ.10 లక్షలు మంజూరు చేశారు.మొత్తంగా సమావేశంలో రూ.1.71 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు పరిపాలనాపరమైన మంజూరులు లభించాయి.

ఈ సమావేశంలో వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భూ రీసర్వే పనులను పర్యవేక్షించి

# వేగవంతం చేయాలి

**22-ఏ, రెవెన్యూ సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలి**

**పాత, ప్రస్తుత భూముల డేటాను పోల్చి ఖచ్చితమైన వివరాలు సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** భూ రీసర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు 22--ఏ కింద నిషేధిత భూముల వివరాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని పాత భూ రికార్డులు, ప్రస్తుతం భూ భారతి, 2లో నమోదైన వివరాలను పరస్పరం పోల్చి ఎలాంటి తేడాలు లేకుండా ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, జిల్లా రెవిన్యూ అధికారి పాండు లతో కలిసి కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, మండలాల తహసీల్దార్లతో భూ రీసర్వే, 22--ఏ, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ......... రెవెన్యూ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి భూ రీసర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

22--ఏ కింద నిషేధిత భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి, 2లో నమోదైన వివరాలను పాత రెవెన్యూ రికార్డులతో పోల్చి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఖచ్చితమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు.

డిసెంబర్ 2025కు ముందు ఉన్న భూముల డేటాను ప్రస్తుతం భూ భారతి, 2తదితర రికార్డుల్లో నమోదైన వివరాలతో పోల్చి, విస్తీర్ణంలో వచ్చిన తేడాలను కేటగిరీల వారీగా గుర్తించాలని సూచించారు. గ్రామాల వారీగా భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించి, పున రావృతమైన విస్తీర్ణాన్ని గుర్తించి మినహాయించడంతో పాటు వ్యవసాయ, వ్యవసాయేతర భూములను వేర్వేరుగా గుర్తించాలని తెలిపారు.

పాత రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం నమోదైన విస్తీర్ణం ఎంత అనే వివరాలను స్పష్టంగా పొందుపరుస్తూ వ్యవసాయ, వ్యవసాయేతర భూముల డేటాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

వ్యవసాయ, వ్యవసాయేతర భూములను సంబంధిత కేటగిరీల వారీగా వర్గీకరించి, ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ప్రైవేటు భూములు ఎంత ఉన్నాయో స్పష్టంగా గుర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా ౹ాదీ కింద నమోదైన భూముల్లో ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను మండలాల వారీగా పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.

వ్యవసాయేతర భూముల విషయంలో వాస్తవ రికార్డులు, భూ భారతి డేటా, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరస్పరం పోల్చి పరిశీలించాలని తెలిపారు. అటవీ భూములు, ఇరిగేషన్ భూములు, చెరువులు తదితర భూములను నిబంధనలకు అనుగుణంగా సంబంధిత కేటగిరీల్లోనే నమోదు చేయాలని స్పష్టం చేశారు.

భూ భారతి వ్యవస్థలో రికార్డుల సవరణకు నిర్దిష్ట ప్రక్రియలు అందుబాటులో ఉన్నందున, తప్పుగా నమోదైన వివరాలను సంబంధిత ఆధారాలతో పరిశీలించి నిబంధనల ప్రకారం సరిచేయాలని కలెక్టర్ తెలిపారు. నిషేధిత జాబితాలో తప్పుగా నమోదైన భూముల విషయంలో అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ ఆదేశించారు. వ్యవసాయ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను మండల స్థాయిలోనే సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అందుబాటులో ఉన్న పాత రికార్డులు, భూ భారతి డేటా, సంబంధిత నిబంధనలను ఆధారంగా చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆయా మండలాల్లోని భూ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, భూ భారతి వ్యవస్థలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా సమస్యలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## భావితరాలకు బాసట బుల్లెట్ ట్రైన్ కోసం కోదాడ నియోజకవర్గ ప్రజలు ఉద్యమించాలి

**బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**




**అక్షిత న్యూస్ మునగాల:** భావితరాలకు బాసటగా బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చి నేషనల్ హైవే 65 మీదుగా శంషాబాద్ సూర్యాపేట కోదాడ విజయవాడ మీదుగా చెన్నైకి బుల్లెట్ ట్రైను ప్లాన్ సిద్ధం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సోమవారం నాడు విద్యార్థులతో కలిసి గణపవరం రోడ్డు ఫ్లైఓవర్ దగ్గర జరిగిన ధర్నాలో మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అలైన్మెంట్ మార్చి నాగార్జునసాగర్ అమరావతి మీదగా చెన్నైకి బుల్లెట్ ట్రైన్ వేయాలని ఆంధ్ర పాలకులు వక్రబుద్ధి చూపిస్తున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మేల్కొని లగా అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజలు బుల్లెట్ ట్రైన్ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బుల్లెట్ ట్రైన్ వస్తే విద్యా ఉద్యోగ వైద్య రంగాలలో అభివృద్ధి జరిగే గమ్యస్థానాలకు చేరుకోవడం సులభతరం అవుతుందని అన్నారు హైదరాబాదులో ఉన్న హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న కోచింగ్ సెంటర్లకు వెళ్లాలన్నా ప్రయాణం దగ్గరవుతుందని ఈ బుల్లెట్ ట్రైన్ కోసం ఎంతవరకైనా ఉద్యమిస్తామని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉద్యమం తీవ్రతరం అయిందని కోదాడ నియోజకవర్గంలో అన్ని వర్గాలను కలుపుకొని భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి షేక్ సైదా బిసి సేన జిల్లా అధ్యక్షుడు చెమట లింగరాజు బీసీ యువజన సంఘం మునగాల మండల అధ్యక్షుడు బాల బోయిన నగేష్ గౌడ్ ఉపేంద్ర యాదవ్ సతీష్ నవీన్ ధరణి నాగరాజు భాను తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించి లబ్ధి దారులకు సహకరించాలి

**ఉమ్మడి వరంగల్ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష**




**వరంగల్, అక్షిత బ్యూరో:** గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖల పనితీరుపై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖల మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం మహబూబాబాద్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు, గృహ నిర్మాణం పురోగతి, రెవెన్యూ సంబంధిత అంశాలపై సమీక్షించినట్లు తెలిసింది. ఆయా జిల్లాల్లోని సమస్యలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల విముక్తికి

# ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని బి సి వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బ్రిటిష్ పాలనలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ కింద అనేక సంచార, అర్ధసంచార జాతులు అణచివేతకు గురయ్యాయని అధికారులు తెలిపారు. అనంతరం ఈ జాతులను ఆ చట్టం నుంచి విముక్తి చేసి

లిడీ-నోటిఫైడ్ ట్రైబ్స్ (విముక్తి జాతులు)లిలిగా గుర్తించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 31న విముక్తి జాతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సంచార, అర్ధసంచార, విముక్తి జాతుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, గృహ వసతి, సామాజిక భద్రత వంటి రంగాల్లో వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పుష్ప లత, సంబంధిత శాఖల అధికారులు, వివిధ జాతుల కుల సంఘాల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవకు గుర్తింపు.. సరోజకు కాంగ్రెస్ జిల్లా బాధ్యత


## రేణుకా అక్షర మహిళా మండలి హర్షం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా పునెం సరోజ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ ఈ నెల 26న ఉత్తర్వులు జారీ చేశారు.మహిళా సమస్యల పరిష్కారం, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న సరోజకు పార్టీ జిల్లా కమిటీలో బాధ్యతలు అప్పగించడంపై రేణుకా అక్షర మహిళా మండలి హర్షం వ్యక్తం చేసింది.మహిళా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న పునెం సరోజకు జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని మండలి సభ్యులు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆమె కృషి చేయాలని ఆకాంక్షించారు. అధిష్ఠానానికి కృతజ్ఞతలు పునెం సరోజ సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్‌కు రేణుకా అక్షర మహిళా మండలి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సరోజకు ఈ బాధ్యత లభించేందుకు సహకరించిన డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌లకు మండలి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.పునెం సరోజను అభినందిస్తూ.. కొత్తగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీకి మరింత సేవలందించాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీల పంపిణీ

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసం నందు వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి (చెక్కులు మరియు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు.అనంతరం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చుక్కగుట్ట తండా నుంచి జూలపల్లి వరకు ఒక కిలోమీటర్ మేర రూ. 1.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.తదుపరి జూలపల్లి నుంచి చంద్రధన వరకు మూడు కిలోమీటర్ల మేర రూ. 2.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కూడా శంకుస్థాపన చేశారు.అలాగే జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 15 ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా,తొలిదశలో 5 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తోందని ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు,పక్కా గృహాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

## ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య: 53



**జగిత్యాల అక్షితబ్యూరో:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు.

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం బిలి53లిబి ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా భవన్ (హైదరాబాద్) ముఖ్య మంత్రి ప్రజావాణి, జగిత్యాల జిల్లా ప్రజావాణికి సంబంధించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులు వచ్చే ప్రజావాణి వరకు పరిష్కరించాలని లేని యెడల దరఖాస్తుదారులకు తగిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

అనంతరం " నేత్రదానం – శ్రేష్ఠ దానం" కార్యక్రమంలో భాగంగా 41వ నేత్రదాన పక్షోత్సవాలు ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించబడునని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం తరఫున నేత్రదానాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మార్చాలని, మరణానంతరం మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపు లేని ఇద్దరు వ్యక్తులు జీవితంలో వెలుగును నింపవచ్చుని ఇది మనిషి చేయగల అత్యంత గొప్పదనం ఒకటి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విముక్త జాతుల అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో విముక్త జాతుల ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విముక్త జాతుల దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విముక్త జాతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వారికి గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడంతో పాటు పిల్లలకు విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. బ్రిటిష్ వారి కాలంలో విముక్త జాతుల వారిని క్రిమినల్ ట్రైబ్స్ చట్టం తీసుకువచ్చి నిర్బంధించిందని, స్వాతంత్రం వచ్చిన తరువాత ఆ చట్టాన్ని ఎత్తివేసి డి–నోటిఫైడ్ ట్రైబ్స్ చట్టం తీసుకువచ్చి విముక్త జాతులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. విముక్త జాతుల వారు తమ సాంప్రదాయ వృత్తులు, కళలు, జానపద ప్రదర్శనలు, జీవన విధానాలు తెలంగాణ సంస్కృతికి ఎంతో విలువైన సంపద అని సమాజానికి వారు ఎన్నో సేవలు అందించారని తెలిపారు. మన సంస్కృతిని సజీవంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ప్రతి విద్యార్థికి విద్య, యువకులకు నైపుణ్యం, ఉపాధి, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవితం అందించే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. విముక్త జాతుల సాంప్రదాయ కళలు, వృత్తులు, జానపద సంస్కృతిని కాపాడుకోవడానికి కృషి చేద్దామని, సమాజంలో అన్ని వర్గాల వారితో సమానంగా జీవించేలా వారి హక్కులను కాపాడుదామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నదీమ్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, విముక్త జాతుల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు శిఖం భూములు కాపాడాలి...

## అక్రమ సాగుపై చర్యలు తీసుకోవాలి..

## ప్రజావాణిలో పిప్రి గ్రామస్తుల ఫిర్యాదు...



**లోకేశ్వరం, ఆగస్టు 31 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లోని పిప్రి గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ చేపట్టి,ప్రభుత్వ భూములను పరిరక్షించాలని పిప్రి గ్రామస్తులు కోరారు.ఈ మేరకు సోమవారం మండల ప్రజావాణిలో ఎంపీడీవో రామకృష్ణకు ఫిర్యాదు చేశారు.గ్రామస్థుల కథనం ప్రకారం.. పిప్రి పెద్ద చెరువుకు సంబంధించిన సుమారు నాలుగు ఎకరాల శిఖం భూమిని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అక్రమంగా వేలం వేసి, కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. పెద్ద చెరువు పరిధిలోని శిఖం భూములను కొందరూ వ్యక్తులు వినియోగించుకోవడం వల్ల చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల ఎమర్జెన్సీ వర్క్స్ ప్రొసీడింగ్స్ కింద ప్రభుత్వ నిధులతో నిర్మించిన రెండు నూతన తూములను ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. తూముల వద్ద ఇష్టారీతిన ఇసుక బస్తాలు వేస్తూ నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.

రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి శిఖం భూముల హద్దులను నిర్ధారించాలని గ్రామస్థులు కోరారు. చెరువు శిఖం భూములను ఆక్రమించి సాగు చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి, ఆక్రమణలు నిజమని తేలితే భూములను స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ నిధులతో నిర్మించిన తూములకు నష్టం కలిగించిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు...